# విశ్వాసంతోనూ తగ్గింపుతోనూ దేవుని మందను నడిపించాలి

## గిద్యోను-దేవుని శక్తిని నమ్మిన, నమ్రతగల నాయకుడు

**ప్రార్థన :** "ప్రభువా గిద్యోనువలె మా పిల్లలు కూడా నీ యందు విశ్వాసముంచడానికి సహాయం చేయి"

పిల్లల అవసరాలు మరియు వారి పరిణితిని బట్టి తగిన కార్యక్రమాలను క్రింది వాటి నుండి ఎన్నుకొండి.

**న్యాయాధి. 7వ అధ్యాయం** నుండి గిద్యోను కథను ఒక పెద్ద బిడ్డగానీ లేదా టీచర్‌గానీ చెప్పాలి లేదా చదివి వినిపించాలి.

- మిద్యానీయులు ఇశ్రాయేలు దేశంపై దండెత్తి విలువైన ప్రతివస్తువును దోచుకొన్నారని వివరించండి.
- తన ప్రజలు విగ్రహారాధన చేశారు గనుక మిద్యానీయులు వారిని శిక్షించేలా దేవుడు అనుమతించాడు.
- ఒక వ్యక్తి దేవున్ని నమ్మినందున దేవుని ప్రజలను విజయం వైపు ఎలా నడిపించాడో ఈ కథ చెప్తుంది.

**కథ చెప్పిన తర్వాత, ప్రశ్నలను న్యాయాధిపతులు 7వ అధ్యాయం నుండి అడగండి.**



- భయపడుతున్న వారిని ఇంటికి పంపించేయమని దేవుడు గిద్యోనుకెందుకు చెప్పాడు? *(2వ వచనం చూడండి)*
- తనతో పాటు ఏ సైనికులను యుద్ధానికి తీసుకొని వెళ్ళాలో దేవుడు గిద్యోనుకు ఏ విధంగా చూపించాడు? *(7వ వచనం మంచి సైనికులు నీళ్ళు త్రాగడానికి తలవంచలేదు. నోటితో నీళ్ళను నేరుగా గతకలేదు. వారు చేతులతో నీరు తీసుకొని నోటికందించుకొని త్రాగారు)*
- వారి శత్రువులు తాము ఓడిపోతామనే విషయాన్ని సూచించే ఏ కలగన్నారు? *(13-15 వచనాలు)*
- ఇశ్రాయేలు సైనికులు తమతోపాటు ఏ మూడు వస్తువులు తీసుకొని వెళ్ళారు? *(16వ వచనం చూడండి)*
- శత్రు సైన్యాన్ని ఓడించడానికి దేవుడు 300 మంది సైనికులను ఎలా వాడుకొన్నాడు? *(20వ వచనం చూడండి. లోపల దివిటీలను దాచిన మంటి కుండలను వారు పగులగొట్టి ఎడమ చేతిలో దివిటీలను పట్టుకొని కుడిచేతితో బూరలు ఊదారు. హఠాత్తుగా కనబడిన జ్వాలలు మరియు పెద్దశబ్దం శత్రువులను ఆందోళన పర్చింది. చీకటిలో వారు తమలోతాము ఒకరితో ఒకరు యుద్ధం చేసుకొన్నారు)*

గిద్యోను విజయం వివరించే కథను **నాటికగా ప్రదర్శించండి.**

- ఆరాధనను నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి ఈ నాటిక ప్రదర్శనకు ఏర్పాట్లు చేయండి.
- బోధన సమయంలో పిల్లలను సిద్ధపర్చండి.
- పెద్దపిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.
- **పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో ఏం చేయాలో జ్ఞాపకం చేయాలి.

  **దేవుని స్వరం**

  **గిద్యోను :** గిద్యోను పాత్రధారిగా ఒక బూర, కుండ మరియు దివిటీ పట్టుకోవాలి. అవి లేకపోతే వాటి పటాలను పట్టుకోవాలి.

  **మిద్యానీయుడైన సైనికుడు**

  **కథకుడు**

- **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.
  **భయపడిన సైనికుడు**
  **అజాగ్రత్తగా ఉన్న సైనికుడు**
  **జాగ్రత్తగల సైనికుడు**
  **శత్రు సైనికులు**

**కథకుడు :** న్యాయాధి.7:1–8 నుండి కథలోని మొదటి భాగం చెప్పి "దేవుడు గిద్యోనుతో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**దేవుని స్వరం :** నీతో చాలా మంది సైనికులున్నారు కాబట్టి తమ బలంతోనే ఈ యుద్ధం గెలిచామని ఇశ్రాయేలీయులనుకొంటారు. ఒకవేళ ఎవరైనా భయపడితే ఇంటికెళ్ళి పోవచ్చని సైనికులకు చెప్పు. మిగిలినవారు ప్రవాహం నుండి నీళ్ళు త్రాగే పద్ధతి గమనించు. ఎవరైతే అప్రమత్తంగా ఉంటారో వారిని మాత్రమే యుద్ధానికి తీసుకొని వెళ్ళు".

**గిద్యోను :** మీలో ఎవరికైతే భయమేస్తుందో వారు ఇంటికెళ్ళిపోవచ్చు. మిగిలిన వారువచ్చి ఈ ప్రవాహంలోని నీళ్ళుత్రాగండి.

**భయపడ్డ సైనికులు :** భయంతో వణికిపోతూ "నాకు భయమేస్తుంది. నేను ఇంటికెళ్ళిపోతాను" అంటూ వెళ్ళిపోవాలి.

**అజాగ్రత్త ఉన్న సైనికులు :** గిన్నెను నేలపై ఉంచాలి. తల వంచి నీటిని గతికినట్టుగా చేయాలి, తర్వాత గట్టిగా "నేను తలవంచి కుక్కలా గతికిన సమయంలో అప్రమత్తంగా ఉండడం మరిచాను" అంటూ గిన్నెనక్కడే వదలివెళ్ళిపోవాలి.

**జాగ్రత్తగల సైనికులు :** గిన్నెలోని నీళ్ళు చేతులతో తీసుకొని త్రాగుతూ, నేను నీళ్ళుత్రాగే సమయంలో కూడా మెళకువగా, జాగ్రత్తగా ఉండాలి. కేవలం 300 మందియే మిగిలాం. అయినా దేవుడు మాకు విజయమివ్వగలడు.

**కథకుడు :** న్యాయాధి.7:9–19 నుండి కథలోని రెండవభాగం చెప్పాలి తర్వాత దేవుడు గిద్యోనుతో ఏంచెప్తున్నాడో వినండి అనాలి.

**దేవుని స్వరం :** మీ శత్రుస్థావరానికి వెళ్ళి అక్కడ వారేం మాట్లాడుకొంటున్నారో విను.

**గిద్యోను :** మిద్యాను సైనికుని వెనుక నిశ్శబ్ధంగా నక్కి నక్కి వెళ్ళాలి.

**మిద్యాను సైనికుడు :** నాకొక కలవచ్చింది ఒక చిన్న రొట్టె నా గుడారంలోకి దొర్లుకొంటూ వచ్చి దానిని నాశనం చేసింది. అంటే మనం యుద్ధంలో ఓడిపోతామన్న మాట.

**గిద్యోను :** వెనుదిరిగి తన సైనికుల వద్దకెళ్ళి "ఇశ్రాయేలు సైనికులారా ఈ యుద్ధంలో మనంగెలిచేలా సహాయం చేస్తానని దేవుడు మనకు చూపించాడు. ఇదిగో ఈ బూరలు మరియు కుండలలో దాచిన ఈ దివిటీలు తీసుకొండి. మనం శత్రు స్థావరానికి సమీపించగానే ఈ కుండలు పగులగొట్టి బూరలు ఊదాలి.

**కథకుడు :** కథలో మూడవ భాగం చెప్పాలి (20–22 వచనాలు) గిద్యోను ఏమంటున్నాడో వినండి అనాలి.

**గిద్యోను :** "బూరలూదండి" అని గట్టిగా అనాలి.

**జాగ్రత్తగా ఉన్న సైనికుడు :** బూర ఊది, కుండ పగులగొట్టి, దివిటీని పైకెత్తి పట్టుకోవాలి. తర్వాత "యెహోవా ఖడ్గము, గిద్యోను ఖడ్గము" అని గట్టిగా అరవాలి.


**శత్రు సైనికులు :** గందరగోళంగా అటూఇటూ పరుగెత్తి ఒకరితో ఒకరు యుద్ధం చేయాలి. తర్వాత "చాలా చీకటిగా ఉంది. ఏమీ కనబడడంలేదు ఆ శబ్ధమేమిటి ఆ దివిటీలు చూడండి. మన చుట్టూ ఉన్నాయి అంటే శత్రువులు మన మధ్యలో కొచ్చేశారన్న మాట పరుగెత్తండి పారిపోదాం" అంటూ పరుగెత్తాలి.

**కథకుడు :** నాటిక ప్రదర్శన అయిపోయిందని ప్రకటించి, సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దలనడగవచ్చు.

మనం బలహీనులమైనప్పటికీ ఒకవేళ దేవుని యందు నమ్మకముంచితే ఆయన మనలనెలా ఉపయోగించుకొంటాడో తెలిపే ఇతర ఉదాహరణలను చర్చించండి. (పెద్దలుగానీ లేదా పిల్లలుగానీ ఉదాహరణలివ్వవచ్చు)

దివిటీని లోపల ఉంచిన ఒక జాడీ పటాన్ని లేదా కుండ పటాన్ని గీయండి. దాన్ని చూస్తూ గీయాలని పిల్లలకు చెప్పండి.



- పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు మరియు తల్లిదండ్రులకు చూపించాలి.
- ఒకవేళ ఆయనను నమ్మితే, ఆయన యందు విశ్వాసముంచితే, దేవుడు బలహీనులను కూడా వాడుకొంటాడని ఆ పటం వివరిస్తుందని చెప్పాలి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

**కవిత :** కీర్తన 23లోని వచనాలను ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

**కంఠత వాక్యం :** మార్కు 9:35

గిద్యోనువలె విశ్వాసంతో నాయకత్వం వహించడం గూర్చి పెద్దపిల్లలు పాటలు, పద్యాలు లేదా నాటిక వ్రాయాలి. వారంలో ఎప్పుడైనా వారాపని చేయవచ్చు.

**ప్రార్థన :** "ప్రభువా, నీవే సర్వశక్తిమంతుడవు నీవెప్పుడూ శత్రువు మీద విజయం సాధిస్తావు. మేం బలహీనులం కాని నీ శక్తిని నమ్ముతున్నాం. ఏం జరిగినా ఫర్వాలేదు క్రీస్తు నందు మేం విజయులం".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net